## పంచాయతీ కార్మికుల సమ్మెపై

# ప్రభుత్వం స్పందించాలి

- న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెను నివారించండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాషా
- పాల్వంచ తాసిల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసనకు సంఘీభావం





## జీరో లైఫ్ లాస్‌కు

# సన్నద్ధంగా ఉండాలి

- గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి
- అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి
- చెరువులు రక్షణకు ఇసుక బస్తాలను అందుబాటులో ఉంచాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- గోదావరి వరదలు ముందస్తు చర్యలపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశం



**శామ్, జూలై11(కెరటం ప్రతినిధి)**

గోదావరి వరదలు వల్ల ఒక్క ప్రాణానికి హాని లేకుండా జీరో లైఫ్ లాస్ గా ప్రతి ఒక్కరూ సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. మంగళవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో గోదావరి వరదలు ముందస్తు చర్యలపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలు వల్ల ప్రమాదాలు జరుగకుండా చేపట్టాల్సిన చర్యలపై ఆయా శాఖల అధికారులు తప్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వరద తీవ్రతను బట్టి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ముందస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ముంపుకు గురయ్యే వరకు వేచి ఉండకుండా ముందుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని చెప్పారు. వరదల నుండి ప్రజలను కాపాడేందుకు గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సమావేశంలో కేటాయించిన విధులపై దిశానిర్దేశం చేసిన విధంగా అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న ఐదు నెలలకు సరిపోను నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. వరద ముంపు చర్యలు పర్యవేక్షణకు సెక్టోరియల్, జోనల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. 70 అడుగుల వరకు వరద వచ్చినా విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయు విధంగా ఏర్పాటు చేశామని, ఏదేని అత్యవసర పరిస్థితుల్లో అంతరాయం ఏర్పడితే ఇతర ఫీడర్ల ద్వారా సరఫరా చేయు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గత సంవత్సరం 24 గంటల్లో విద్యుత్ సరఫరా చేశారని, అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం సేవలు అందించాలని సూచించారు. పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాల్లో పరిశీలన చేయాలని చెప్పారు. ముంపునకు గురయ్యే అవకాశాలున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. విస్తకాంప్లెక్స్ వద్ద మురుగునీరు తోడేందుకు 500 హార్స్ పవర్స్ కలిగిన మోటార్లు సిద్ధంగా ఉన్నాయని, అదనంగా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. వర్షాలు వల్ల చెరువులు రక్షణకు ముందస్తుగానే పరిశీలన చేయాలని, ఇసుక బస్తాలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. పర్యవేక్షణకు అదనపు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని చెప్పారు. మనుబోతుల చెరువు, కొత్తకాలని, రెడ్డికాలని, విస్తాకాంప్లెక్సు వద్ద స్లూయిస్ లీకేజిలు లేకుండా పకడ్బంది చేయాలని చెప్పారు. ముంపు మండలాల అధికారులు గోదావరి ఏ స్థాయికి వస్తే ఏ ఏ గ్రామాలు ముంపుకు గురవుతాయో టోఫోగ్రఫి, ఇరిగేషన్ అధికారుల కాంటూర్ నివేదికలు ప్రకారం ప్రజలను తరలించేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రజలకు వేచి చూసే ధోరణి ఉంటుందని, జాప్యం చేయక తరలించేందుకు పోలీస్ సహాకారం తీసుకోవాలని చెప్పారు. ముంపు మండలాల్లో గర్భిణిలను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలని చెప్పారు. అన్ని ఆసుపత్రుల్లో అత్యవసర మందులు, అంబులెన్సులు, ఆర్బిఎస్కే వాహనాలు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పడిపోయిన చెట్లు తొలగించేందుకు ట్రాక్టర్లు, జెసిబిలు, కటింగ్ పరికరాలు అందుబాటులో ఉంచాలని రహదారుల అధికారులకు సూచించారు. వరదకు, ముందు తరువాత చేపట్టాల్సిన చర్యలపై వ్యవసాయ, ఉద్యాన అధికారులు సిద్ధంగా ఉండాలని చెప్పారు. మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అత్యసవర పరిస్థితుల్లో మంచినీరు సరఫరా చేసేందుకు ట్రాక్టర్లు సిద్దంగా ఉంచాలని మిషన్ బగీరథ అధికారులకు సూచించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేయు చేయు విధంగా కంట్రోల్ రూము ఏర్పాటుతో పాటు మండల, జిల్లాస్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని చెప్పారు. వరదలతో వాగులు, వంకలు పొంగి పొర్లే రోజుల్లో ప్రజలు రవాణా చేయకుండా నియంత్రణ చేసేందుకు బారికేడింగ్ చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజలతో పాటు పశువులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశాలున్నాయని, కాబట్టి ముందస్తుగానే సమాచారం ప్రజలకు చేరవేసి రక్షణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సింగరేణి, కేటిపిఎస్, ఐటిసి, నవభారత్ తదితర సంస్థల యొక్క రెస్క్యూ టీముల సేవలు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్డీఓకు సూచించారు. మంపు గ్రామాల్లో పశువుల సంరక్షణ చర్యలు చేపట్టాలని, పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక అధికారులను ఆదేశించారు. నీటి నిల్వలు లేకుండా డ్రెయిన్లు పరిశుభ్ర పరచడం, డ్రైయిన్లు నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు. వరదనీరు నిల్వ లేకుండా వెళ్లేందుకు డ్రెయిన్లను పరిశుభ్రం చేయాలని చెప్పారు. పారిశుద్య కార్యక్రమాలు చాలా కీలకమని చెప్పారు. గోదావరి ఘాట్ వద్ద మురుగు తొలగించేందుకు జెట్టింగ్ యంత్రాలను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బంది, యంత్రాలతో పాటు బ్లీచింగ్, సోడియం హైపోక్లోరైడ్, ఫాగింగ్ ద్రావణ నిల్వలు అందుబాటులో ఉంచాలని డిపిఓకు సూచించారు. మండల స్థాయిలో సమావేశం నిర్వహించి వరదల పట్ల పాటించాల్సిన జాగ్రత్తలు, వరదల సమయంలో యంత్రాం గానికి సహాకరించాలనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తహసిల్దార్లను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉంచాలని, తహసిల్దార్ జారీ చేసిన కూపన్లు ప్రకారం వినియోగించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరద సంరక్షణ చర్యల్లో ముందస్తు సన్నద్ధత అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటే శ్వర్లు, ఏఎస్పి పరితోష్ పంకజ్, భద్రాచలం ఆర్డీఓ రత్న కళ్యాణి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## పంచాయతీ కార్మికుల సమ్మెపై

# ప్రభుత్వం స్పందించాలి

- న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెను నివారించండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాషా
- పాల్వంచ తాసిల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసనకు సంఘీభావం



**శామ్, జూలై11(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర వ్యాపితంగా గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడం ద్వారా సమ్మెను నివారించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాషా కోరారు. సమస్యల పరిష్కారం కోరుతూ జరుగుతున్న నిరవధిక సమ్మె సందర్భంగా పాల్వంచ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన నిరసన శిభిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి సిపిఐ జిల్లా సమితి పక్షాన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీమ్ కోర్టు సూచించిన సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనే ఆదేశాలను ప్రభుత్వం గౌరవించి అమలు చేయాల్సిన భాద్యత ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా కనీస వేతనాలు అమలుకు నోచుకోవడం లేదని, అధికారులు, కాంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాలపై కార్మికులు బ్రతు సాగించాల్సిన దుస్థితి ఏర్పడిందని. మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న కార్మికులకు ఓ న్యాయం, పంచాయతీల్లో పనిచేస్తున్నా కార్మికులకు ఓ న్యాయమా అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులకు రూ.19వేల వేతనం చెల్లిస్తుంటే అదే విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులకు ఎందుకు చెల్లించరని ప్రశ్నించారు. పనిభద్రత, జీవిత భీమా, వైద్యం, చట్టపరమైన హక్కులు కోసం పోరాడుతున్న కార్మికుల డిమాండ్లు పరిష్కరించి తమ చిత్తశుద్దిని నిరూపించుకోవాలని, ప్రధానమైన క్రమబద్ధీకరణ హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డి సుధాకర్, సీతారాంరెడ్డి, శనగరపు శ్రీనివాస్, జేఏసి నాయకులు ఎండి యూసుఫ్ చంచలపూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నీటి గోస తీరేనా..?

- గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు జాడా లేదు
- నీరు లేక తీవ్ర అవస్థలు.. వెలగని విద్యుత్ దీపాలు
- కమ్మరిగూడెంలో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలి
- కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండలం అధ్యక్షులు గద్దల రమేష్



**శామ్, జూలై11(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ మండల పరిధి సోములగూడెం గ్రామపంచాయతీ లోని కమ్మరిగూడెం లో గత పది రోజుల నుంచి నీటి సౌకర్యం, మరియు ఎన్నో రోజుల నుంచి విద్యుత్ దీపాలు వెలగక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సంబంధిత అధికారులు, మరియు ప్రజా ప్రతినిధులు వెంటన్నే స్పందించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండలం అధ్యక్షులు గద్దల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కమ్మరిగూడెం గ్రామాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్నటువంటి ప్రధాన సమస్య నీటి సమస్య, గ్రామంలో విద్యుత్ దీపాలు వెలగట్లేదని, గ్రామంలో రాత్రి వేళలో పాములు తేళ్లు తిరుగుతున్నాయని స్తంభాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయమని గ్రామ పంచాయతీ సెక్రెటరీనీ మరియు సర్పంచిని, నీటి సమస్యతో ఇబ్బందికి గురవుతున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులని ఎన్నోసార్లు సమస్యలు చెప్పిన గాని స్పందించడం లేదని గ్రామ ప్రజలు ఆవేదనతో ఆయనతో అన్నారు. ఇంకా మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి ఇకనైనా పైన ఉన్నది అధికారులు స్పందించి మా గ్రామానికి వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరినారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు కాపా శ్రీనివాస్, యూత్ టౌన్ అధ్యక్షులు హెచ్ మధు తదితరులు పాల్గొన్నారు.



## విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగులకు

# కౌన్సిలింగ్ చేయాలి

- సింగరేణి ఉద్యోగుల సమస్యలు నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలి
- జిఎం పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు
- అన్నిఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కానఫరెన్స్

**శామ్, జూలై11(కెరటం ప్రతినిధి)**

విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ చేయాలని, సింగరేణి ఉద్యోగుల సమస్యలు నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలని జిఎం పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు తెలిపారు. సింగరేణి ప్రధాన కార్యలయ కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిఎం పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు, జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే. బసవయ్య సమీక్షను నిర్వహించారు. ముందుగా జిఎం పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు 11వ వేజ్ బోర్డు కింద సవరించిన పే స్కేల్‌ల అమలు జూన్ నెల వేతనాల నుండి చెల్లించటంలో కృషి చేసిన సంక్షేమ అధికారులు, పర్సనల్, ఈఆర్‌పి, ఐటి డిపార్ట్మెంట్ అధికారులను అభినంధించారు. అనంతరం ఎన్‌సిడబల్యూఏ ఉద్యోగుల సంక్షేమనికి, కోర్టు కేసులకు సంబంధించిన అంశములను చర్చించారు. అదే విధముగా విధులకు గైహాజరవుతున్న ఉద్యోగులకు కౌన్సింగ్ చేయాలని సూచించారు. క్యాడర్ స్కీం ప్రమోషన్స్ కు సంబంధించిన తదితర అంశములపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సింగరేణి ఉద్యోగుల సమస్యలు ఏవైనా ఉంటే జాప్యం చేయకుండా కంపనీ నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలని సంక్షేమ అధికారులు పర్సనల్ అధికారులకు, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏజిఎం పర్సనల్ కే.శ్రీనివాస రావు, ఎస్‌ఓటు డైరక్టర్ పా మురలీధర రావు, డిజిఎం (పర్సనల్) పిఎం వింగ్ అజయ్ కుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్ వరప్రసాద రావు, డివై.పిఎం ఎల్. తిరుపతి, సీనియర్ పిఓలు సత్యనారాయణ, ప్రవీణ్, అన్నీ ఏరియా ల పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల్లో పోలీసుల తనిఖీలు

**బూర్గంపహాడ్, జూలై11(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక, మండల కేంద్రంలోని ఎరువుల, పురుగు మందుల దుకాణాలను మంగళవారం ఎస్ఐ పి.సంతోష్ తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో గల రికార్డులను, నిల్వాలు,బిల్లు పుస్తకాలు,స్టాక్ ఇన్వాయిస్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎన్నికలప్పుడే ఓటర్లు గుర్తొస్తే ఎలా..!?

## బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

శామ్, జూలై11(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం నియోజకవర్గంలో సమస్యలు కుప్పలుతెప్పలుగా ఉన్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని గాజులరాజం బస్తీ ఇరవై ఐదవ వార్డులో ఇంటింటికి బీఎస్పి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా కేంద్రంగా ఏర్పడిన్నపటికి సమస్యలు మాత్రం అలాగే ఉండిపోయాయని విమర్శించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేయకుండా ఒకరి మీద ఒకరు గిల్లికజ్జాలు పెట్టుకుంటూ తొమ్మిదేళ్ల సుదీర్ఘ కాలాన్ని వృధా చేశారని అన్నారు. పాలక, ప్రతిపక్ష పార్టీలు కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రజలను కేవలం ఎన్నికల అప్పుడు మాత్రమే



ఉపయోగించుకునే ఓటు యంత్రాలుగా



చూస్తున్నారని ఆక్షేపించారు ప్రజా సమస్యలు వేరు,రాజకీయాలు వేరుగా చూసినప్పుడే అభివృద్ధి ఉరుకులు,పరుగులు పెడుతుందని పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని ప్రజలకు రోజుకు గంట పాటు మంచినీరు సరఫరా చేయలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని విమర్శించారు. ప్రజల సమస్యలను తెలుసుకునే విషయంలో వారి పక్షాన పోరాటం చేసే విషయంలో బీఎస్పీ వెనక డుగు వేయదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, రాయరాకుల జగదీశ్, శివశంకర్, ఎస్.కె.ఆదాం, దాసరి జైసింగ్ తదితరులు పాల్గొన్నారు.






## బీసీల్లో రాజకీయ చైతన్యం రావాలి

శామ్, జూలై11(కెరటం ప్రతినిధి)

బీసీల్లో రాజకీయ చైతన్యం వస్తేనే బీసీలకు అధికారం వస్తుందని బీసీ నాయకులు నాగా సీతారాములు అన్నారు.ఓబిసి జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల. వీరభద్రం, ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీసీల ఐక్యవేదిక సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ పిసిసి అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు వి హెచ్ హనుమంతరావు మాట్లాడుతు ప్రజల బాధలు తెలుసుకోవడానికే రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారన్నారు. తెలంగాణలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్లు కేటాయించి 54 శాతం ఉన్న బీసీలకు పెద్దపీట వేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతగా రాష్ట్రంలో ప్రజలంతా మద్దతుగా నిలిచి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ. దుర్గాప్రసాద్, బీసీ నాయకులు ఎడవల్లి.కృష్ణ, రాంబాబు యాదవ్,శేఖర్ గౌడ్, కొత్తా.సీతారాములు, నర్సింహారావు, బుక్కా.కృష్ణవేణి, గోపి,గంగరాజు, దేవేందర్, భాష్కర్, వెంకన్న, రామనాథం,నరేష్, చంద్రయ్య,భరత్, కృష్ణ ప్రసాద్, రామకృష్ణ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.






## జీ.కే ఓ.సి.పి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ.రజాక్

శామ్, జూలై11(కెరటం ప్రతినిధి)

జీ.కే ఓ.సి.పి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టిబిజికెఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ.రజాక్ తెలిపారు. జీ.కే, ఓ.సి.పి,ఉద్యోగుల సమస్యలను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు, ఏజిఎం, పర్సనల్ సామ్యూల్ సుధాకర్, జీ.కే ఓ.సి,ప్రాజెక్ట్ ఆఫీసర్ మిక్కిలినేని శ్రీరమేష్, మేనేజర్ ఎస్ఎస్ఆర్ మురళిలను ఎండి.రజాక్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీ.కే ఓ.సి, మైన్ ప్రాజెక్టు ప్రారంభం అయ్యేవరకు కార్మికులను ఇక్కడే సర్దుబాటు చేయాలని కార్మికులను ఎక్కడకు పంపకుండా జీ.కే ఓ.సి.పి, నందు, కొత్తగూడెం ఏరియాలోని ఓ.సి.పి, డిపార్ట్మెంట్లలో సర్దుబాటు చేసే విధంగా చూడాలని వారిని కోరారు. జీకే ఓసిపి ఉద్యోగుల సమస్యలపై వారితో మాట్లాడడం జరిగింది. వారు దీనికి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి చెరిపల్లి నాగరాజు, వర్కమెన్ ఇన్స్పెక్టర్ సదానందం,గొపు కుమారస్వామి, భీముడు, విప్లవ్, కలవల శ్రీనివాస్, పోశం శ్రీనివాస్, గణేష్, జి.ఎల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా పోస్టులను

# ఇంకెప్పుడు భర్తీ చేస్తారు ?

- నేడు యస్.యఫ్.ఐ, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త బంద్
- విద్యాసంస్థల బంద్‌ని జయప్రదం చేయండి
- సమస్యల వలయంలో ప్రభుత్వ విద్యాసంస్థలు
- వ్యాపార కేంద్రాలుగా మారిన కార్పొరేట్, సెమీ కార్పొరేట్ పాఠశాలలు
- డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల. రమేష్ పిలుపు



**శామ్, జూలై11(కెరటం ప్రతినిధి)**

ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న టీచర్స్,లెక్చరర్స్,ఎంఈఓ పోస్టులను ఇంకెప్పుడు భర్తీ చేస్తారు అన్ని,రేపు 12వ యస్.యఫ్.ఐ,వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే విద్యాసంస్థల బంద్‌కి డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, విద్యార్థులు, తల్లిదండ్రులు, యాజమాన్యాలు బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక చిమ్మపుడి గ్రామంలో జరిగిన యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ సమావేశంలో చింతల.రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జులై 12న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ప్రత్యక్షంగా పరోక్షంగా బందులో పాల్గొంటుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమైన నెల రోజులు గడుస్తున్నా ఇంకా పాఠ్య పుస్తకాలు అందలేదని, అనేక స్కూల్స్ మూత్రశాల సమస్యలు ఇంకా ఉన్నాయని, టీచర్స్ సమస్యతో కొన్ని స్కూల్ ఇబ్బంది పడుతుంటే, విద్యార్థులు లేక మరి కొన్ని పాఠశాల మూసివేస్తున్న దుస్థితి కనపడుతుందని ఈ రెండిటికి ప్రభుత్వమె బాధ్యత వహించాలని ఆయన సందర్భంగా అన్నారు.

మరొక పక్క విచ్చల విడిగా ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు అను మతులు ఇచ్చి, ఎటువంటి నిబంధన లేకుండా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలకు మౌలి వసతులు కల్పించుకుండా మూసివేసే కుట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రవేట్ కార్పొరేట్ సెమీ కార్పొరేట్ స్కూల్లో ఫీజుల మోత మోగిస్తున్నారని, విద్యా హక్కు చట్టం 2009 తుంగలో తొక్కి ఇష్టం వచ్చిన రీతిలో గవర్నమెంట్ బాడీ లేకుండా ఫీజు వసూలు చేస్తున్నారని, స్కూల్లోనే బుక్స్, షూస్ ఇతర సామాగ్రి ఎక్కువ రేట్లకు అమ్ముతూ తల్లిదండ్రులు మోసం చేస్తున్నారని వీటిపై నియంత్రం లేదని ఆయన అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా టీచరు పోస్టులు లెక్చర్ పోస్టులు ఎన్నో పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయకుండా ఎలా విద్యాసంస్థలు బాగుపడతా యని ఆయన ప్రశ్నించారు. వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఇలాంటి న్యాయమైన డిమాండ్స్ కోసం జరుగుతున్న బందుకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, ఈ బందుకు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు, యాజమా న్యాలు స్వచ్ఛందంగా సహకరించి జయప్రదం చేయగలరని కోరారు. ఈ సమావేశంలో యస్.యఫ్.ఐ మండల ఉపాధ్యక్షుడు జోనెబోయిన.నవీన్, నాయకులు దొంతు.గణేష్, జోనెబోయిన. సందీప్, నవీన్, అజయ్, సాయి, సురేష్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# సబ్జిమండి బోనాల బ్రోచర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, జూలై 11(కెరటం ప్రతినిధి)**



శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ మహంకాళి దేవాలయం నుండి నటరాజ్ నగర్ లోని నల్లపోచమ్మ దేవాలయం బోనాల ఉత్సవాల బ్రోచర్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది, తదనంతరం అమ్మవారి ఘటం ఊరేగింపు కార్యక్రమాలు జరిగాయి, ఈ రోజు టప్పాచబుత్ర, లోథ క్షతియ నగరం, మలైమేట్, నటరాజ్ నగర్, అంబేద్కర్ నగర్, కుమ్మరి వాడి వీధులలో అమ్మవారి ఘటం ఉరేగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ప్యాటా నంద కిశోర్ గారు, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కుడుముల రాకేష్, కోశాదికారి కట్ట శ్రీనివాస్ సలహాదారులు కట్ట రాజయ్య, కట్ట శివరాజ్, సేనాపతి చంద్రశేఖర్, జలగరి వేణు, గుడుమని అశోక్ కుమార్, బుర్రా వేణు కుమార్, కట్ట నర్సింగ్ రావు, ఆవుశెట్టి శ్యాం సుందర్, ఇంకా దేవాలయ కమిటీ సభ్యులు మామిడి మల్లేశ్, చింత జయరామ్, కట్ట స్వామి, చాట్ల బాబురావు, సేనాపతి మన్మథుడు తదితరులు ఇందులో పాల్గొన్నారు.



## కార్మికుల సమ్మె

# ప్రభుత్వ నిర్లక్ష్యమే..

- మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను దోచుకుంటున్న ప్రభుత్వం
- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ

**శామ్, జూలై11(కెరటం ప్రతినిధి)**

కనీస వేతనాలు, చట్టబద్ద హక్కులు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మద్యాహ్న భోజన పథకం మహిళా కార్మికుల శ్రమను దోచుకుంటోందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ అన్నారు. కనీస వేతనాలు, పనిభద్రత, చట్టబద్ద హక్కుల డిమాండ్లకోసం మద్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. వంటామార్పుకు స్వస్థి చెప్పిన కార్మికులు బస్టాండ్ సెంటర్లో నిరసన దీక్ష చేపట్టారు. రెండో రోజు శిభిరాన్ని ప్రారంభించిన అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంపై విసుగుచెందిన పంచాయతీ కార్మికులు, మద్యాహ్న భోజన కార్మికులు సమ్మెబాట పట్టారని, అంగన్వాడీ సిబ్బందితో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు తమ సమస్యల పరిష్కారంకోసం సమ్మెచేపట్టేందుకు సిద్దమవుతు న్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలతోనే సరిపెట్టుకుం టున్నాడని, కార్మికులకు ఇచ్చిన వాగ్ధానాలు, హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని, కనీసం చట్టబద్ద జీవోలు కూడా అమలు చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడని విమర్శిం చారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఒక్కో విద్యార్ధికి ప్రస్తుత ధరలకు అనుగుణంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెను నివారించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులతోపాటు మధ్యాహ్న భోజన కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్ర మంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్, విజయలక్ష్మి, పుష్పావతి, ప్రభావతి, మంగ, వెంకటలక్ష్మి, గద్దం రాధ, ఇందిరా, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం ఎండి ఎన్ శ్రీధర్‌ని కలిసిన బి.వెంకట్రావు

**శామ్, జూలై11(కెరటం ప్రతినిధి)**

సింగరేణి రామగుండం ఏరియాలో మెడికల్ కళాశాల సాధించి నందుకుకృషి చేయడంతో పాటు ఆ మెడికల్ కళాశాలలో సింగరేణి కార్మికులకు ఉద్యోగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించినం దుకు సంస్థ సీఎం ఎండి ఎన్ శ్రీధర్‌కి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి వెంకట్రావు గారు హైదరాబాదులో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందన తెలియజేశారు. ఈ మెడికల్ కళాశాలలో అర్హత కలిగిన ఉద్యోగుల కార్మికుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐదు శాతం రిజర్వేషన్‌లో భాగంగా ప్రతి ఏడాది కార్మికుల పిల్లలకు ఏడుగురుకి డాక్టర్ విద్య అవకాశం కలుగుతుందని తెలిపారు.